# B) ద్వితీయభాష – తెలుగు – 10వ తరగతి

# 2021 పబ్లిక్ పరీక్ష – ప్రశ్నాపత్రం రూపకల్పన

## మార్గదర్శకాలు

- ద్వితీయభాష తెలుగులో మొత్తం '8' పాఠాలు, '4' ఉపవాచకం పాఠాలు ఉన్నాయి. వీటిలో 4వ పాఠం 'బకాసురుడి విందు', 6వ పాఠం 'మాట్లాడే నాగలి' పాఠ్యాంశాలను 2021 పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నుండి మినహాయించారు. కాబట్టి మిగతా పాఠ్యాంశాల ఆధారంగానే ప్రశ్నాపత్రాన్ని రూపొందించాలి.
- PART 'A' లోని ప్రశ్నలను, PART 'B' లోని పదజాలం ప్రశ్నలను సూచించిన పాఠాల నుండే ఇవ్వాలి.
- PART 'B' లోని వ్యాకరణాంశాలకు మాత్రం పాఠ్యపుస్తకంలోని మొత్తం 8 పాఠాలను పరిగణనలోకి తీసుకోవాలి.
- ప్రభుత్వ ఉత్తర్వు మెమొ సంఖ్య 777/SE.Prog.II/A1/2021 ప్రకారం ప్రశ్నాప్రతంలోని భారత్వానికి ఎలాంటి మార్పులు ఉండవు. అయితే విద్యార్థులకు భారం కాకుండా ప్రశ్నల సంఖ్యను పెంచి 'చాయిస్' ఇవ్వాలి.
- CCE మార్గదర్శకాల ప్రకారం సామర్థ్యాల వారీ భారత్వం, ప్రశ్నల స్వభావం ఆధారంగా ప్రశ్నపత్రాన్ని రూపొందించాలి.

## సామర్థ్యాల వారీగా భారత్వం – ప్రశ్నలు – మార్కుల వివరాలు

| | |
|---|---|
| I. అవగాహన-ప్రతిస్పందన | 20 మార్కులు |
| II. స్వీయరచన | 4×4=16 (లఘుసమాధాన ప్రశ్నలు) |
| | 2×8=16 (వ్యాసరూప సమాధాన ప్రశ్నలు) |
| III. సృజనాత్మకత | 1×8=8 మార్కులు |
| IV. పదజాలం | 10×1=10 మార్కులు |
| V. వ్యాకరణాంశాలు | 10×1=10 మార్కులు |
| **మొత్తం** | **80 మార్కులు** |

## సామర్థ్యాల వారీగా ప్రశ్నలు, మార్కుల వివరాలు :-

**I. అవగాహన-ప్రతిస్పందన - 20 మార్కులు**

| అంశం | మార్కులు | రిమార్కులు / వివరణలు |
|---|---|---|
| 1. పరిచిత గద్యం | 5 మార్కులు<br>(5×1=5 మార్కులు) | • ఉపవాచక పాఠాల నుండి పేరాను ఇవ్వాలి.<br>• దీని ఆధారంగా '5' అవగాహన ప్రశ్నలు ఇవ్వాలి.<br>• ఒక్కొక్క ప్రశ్నకు '1' మార్కుల చొప్పున మొత్తం 5 మార్కులు ఉండాలి. |
| 2. పరిచిత పద్యం | 5 మార్కులు | • సూచించిన పద్యభాగం అనగా 1. భాగవతరత్నాలు, 5. శతకసుధ, 7. శుభోదయం పాఠాల నుండి ప్రశ్నలు ఇవ్వాలి. |

| అంశం | మార్కులు | రిమార్కులు / వివరణలు |
|---|---|---|
| | | ● వీటిలోని చుక్క గుర్తున్న ఏవైనా 3 పద్యాలను ఇవ్వాలి. ఒకదానికి జవాబు రాయాల్సి ఉంటుంది.<br>● ఇందుకోసం పద్యపూరణం ఒక ప్రశ్న, పద్య పాదాలను తారుమారుగా ఇచ్చి వరుసక్రమంలో పాదభంగం లేకుండా రాయడం ఒక ప్రశ్న, పద్యానికి తాత్పర్యం రాయడం మరొక ప్రశ్న ఇవ్వాలి. ఇలా 3 ప్రశ్నలు ఇస్తే వీటి నుండి ఒక దానికి జవాబు రాయాలి.<br>● దీనికి 5 మార్కులు ఉంటాయి. |
| 3. అపరిచిత గద్యం | 5×2=10 మార్కులు | ● అపరిచిత గద్యం ఇవ్వాలి.<br>● దీని ఆధారంగా '5' అవగాహన ప్రశ్నలు ఇవ్వాలి.<br>● ఒక్కొక్క ప్రశ్నకు '2' మార్కుల చొప్పున మొత్తం 10 మార్కులు ఉండాలి. |

## II. వ్యక్తీకరణ – సృజనాత్మకత - 40 మార్కులు

| అంశం | మార్కులు | రిమార్కులు / వివరణలు |
|---|---|---|
| 1. స్వీయరచన<br>అ) లఘు సమాధాన ప్రశ్నలు | 4×4=16 మార్కులు | ● సూచించిన పాఠ్యాంశాల నుండి 8 ప్రశ్నలు ఇవ్వాలి. వీటిలో '4' ప్రశ్నలకు జవాబులు రాయాలి. |

| అంశం | మార్కులు | రిమార్కులు / వివరణలు |
|---|---|---|
| | | • మొత్తం '8' ప్రశ్నలను వరుసగా ఇవ్వాలి. వేర్వేరు విభాగాలుగా ఇవ్వరాదు.<br>• కవి /రచయితకు చెందినవి '2' ప్రశ్నలు ఇవ్వాలి. 3 ప్రశ్నలు గద్యభాగం పాఠాల నుండి, మిగతా 3 ప్రశ్నలు పద్యభాగ పాఠాలనుండి ఇవ్వాలి. ఇలా మొత్తం 8 ప్రశ్నలను వరుసగా ఇవ్వాలి.<br>• ఒక్కొక్క ప్రశ్నకు 4 మార్కుల చొప్పున మొత్తం 16 మార్కులు ఉంటాయి. |
| ఆ) వ్యాసరూప సమాధాన ప్రశ్నలు | 2×8=16 మార్కులు | • సూచించిన గద్య, పద్య పాఠాల నుండి ప్రశ్నలు ఇవ్వాలి.<br>• గద్యభాగం పాఠాల ఆధారంగా '3' ప్రశ్నలు ఇవ్వాలి. వీటిలో ఒక ప్రశ్నకు జవాబు రాయాలి.<br>• అలాగే కవిత / పద్యభాగం పాఠాల ఆధారంగా '3' ప్రశ్నలు ఇవ్వాలి. వీటిలో ఒక ప్రశ్నకు జవాబు రాయాలి.<br>• పై వాటిలో ఒక్కొక్క ప్రశ్నకు 8 మార్కుల చొప్పున 2 ప్రశ్నలకు మొత్తం 16 మార్కులు ఉంటాయి. |

| అంశం | మార్కులు | రిమార్కులు / వివరణలు |
|---|---|---|
| 2. సృజనాత్మకత | 1×8=8 మార్కులు | • సూచించిన పాఠాలలోని సృజనాత్మక ప్రశ్నల ఆధారంగా ప్రశ్నలు ఇవ్వాలి. వీటిలో ఒకదానికి జవాబు రాయాలి. 8 మార్కులు ఉంటాయి. |

**III. భాషాంశాలు - 20 మార్కులు**

| అంశం | మార్కులు | రిమార్కులు / వివరణలు |
|---|---|---|
| 1. పదజాలం | 10×1=10 మార్కులు | • సూచించిన పాఠాలలోని పదజాలానికి చెందిన ప్రశ్నలు ఇవ్వాలి.<br>• ఒక్కొక్క దానికి 1 మార్కు చొప్పున 10 ప్రశ్నలకు 10 మార్కులు ఉంటాయి.<br>• వీటిలో '2' పదాలిచ్చి సొంతవాక్యాలు రాయమని 2 ప్రశ్నలు ఇవ్వాలి.<br>• మిగతా '8' ప్రశ్నలను అర్థాలు, నానార్థాలు, పర్యాయపదాలు, పదవివరణలు... మొదలగు వాటిని ఇవ్వాలి. వీటిని బహుళైచ్ఛిక ప్రశ్నలుగా ఇవ్వాలి. |

| అంశం | మార్కులు | రిమార్కులు / వివరణలు |
|---|---|---|
| 2. వ్యాకరణాంశాలు | 10×1=10 మార్కులు | • 10వ తరగతి ద్వితీయభాష తెలుగులోని అన్ని పాఠాలు అనగా '8' పాఠాలలోని వ్యాకరణాంశాలను పరిగణనలోకి తీసుకొని ప్రశ్నలను రూపొందించాలి.<br>• ఒక్కొక్క ప్రశ్నకు '1' మార్కు చొప్పున 10 ప్రశ్నలకు 10 మార్కులు ఉంటాయి.<br>• వీటిని బహుళైచ్ఛిక ప్రశ్నలుగా ఇవ్వాలి. |

గమనిక :
- ప్రశ్నలు నిర్దిష్టంగా, అర్థవంతంగా ఉండాలి.
- గందరగోళపరిచేలా వాక్య నిర్మాణం, పదజాలం ఉండకూడదు.
- అక్షర దోషాలు ఉండకూడదు. సూచనలు సూటిగా అర్థమయ్యేలా ఉండాలి.
- జవాబు నిడివిని, సమయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రశ్నలను రూపొందించాలి.
- ప్రశ్నాపత్రం రూపొందించేవారు విధిగా జవాబులు రాసి బోర్డుకు సమర్పించాలి.

# ఎస్.ఎస్.సి. పబ్లిక్ పరీక్ష – 2021 మాదిరి ప్రశ్న పత్రం

## ద్వితీయ భాష – తెలుగు(09T)

(పార్ట్ ఏ & బి)

**సమయం : 3 గం.15 ని.లు** **మార్కులు : 80**

**సూచనలు:**

i. జవాబులు రాయడానికి ముందు ప్రశ్నాపత్రాన్ని క్షుణ్ణముగా చదివి అవగాహన చేసుకోండి.

ii. పార్ట్- 'ఏ' లో ఇచ్చిన ప్రశ్నలకు జవాబులను జవాబు పత్రంలో రాయండి.

iii. పార్ట్ – 'బి' లో ఇచ్చిన అన్ని ప్రశ్నలకు జవాబులను అందులోనే రాసి పార్ట్ – 'ఏ' జవాబు పత్రముతో జతచేయండి.

## పార్ట్ – ఏ

**I అవగాహన ప్రతిస్పందన - 20 మార్కులు**

**అ) కింది పేరాను చదువండి ఖాళీలను పూరించండి. 5×1=5**

ఆనాటి నిజాం ప్రభుత్వం అరిగె రామస్వామిని హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సభ్యునిగా నియమించింది. ఆ రోజులలో ఈ పదవికి నామినేట్ అయిన ప్రథమ హరిజన అభ్యర్థి ఇతడే. రామస్వామి మున్సిపల్ కౌన్సిలర్ గా నగర పౌర పరిపాలన కార్యక్రమాలను అత్యంత శ్రద్ధతో నిర్వహించాడు.

రామస్వామి గ్రంథాలయోద్యమంలో పాల్గొని గ్రామాలలో గ్రంథాలయాలు నెలకొల్పడంలోనూ వాటి ఆధ్వర్యంలో నిరక్షరాస్యత నిర్మూలన లోను ఎంతో కృషి చేశాడు. ఆంధ్ర మహాసభ స్థాపన కాలం నుండి దానిలో సభ్యుడిగా ఉండి, చీలికలు వచ్చినప్పుడు జాతీయ ( కాంగ్రెస్ ) ఆంధ్ర మహాసభలోనే కొనసాగాడు.

1. చీలికలు తర్వాత రామస్వామి ____________ లో కొనసాగాడు.
2. రామస్వామి అత్యంత శ్రద్ధతో నిర్వహించిన కార్యక్రమాలు __________
3. రామస్వామి _________ గా నియమించబడ్డాడు.
4. ____________ నిర్మూలనకై రామస్వామి కృషి చేశాడు.
5. రామస్వామి ___________ ఉద్యమంలో పాల్గొన్నాడు.

**(ఆ) కింది సంభాషణ చదివి, ప్రశ్నలకు జవాబులు రాయండి. 5×2=10**

ల్యాండ్ ఫోన్ రింగ్ కావడంతో రాధిక చేస్తున్న పని మధ్యలో ఆపి పరుగున వచ్చి ఫోన్ ఎత్తింది

"హలో"

"నేను సుమతిని. అవతల మాట్లాడేది రాధికేనా?"

"అవును చెప్పక్కా. ఏంటి సంగతి?"

"కొంచెం అర్జెంట్ పని పడిందే నీతో. ఇద్దరం కలిసి చాలా రోజులైంది. సాయంత్రం ఏడింటికి చార్మినార్ దగ్గర కలవడం కుదురుతుందా?"

"ఉండు ఇప్పుడే చెబుతాను." అంటూ కాసేపు ఆలోచించింది రాధిక. అంత ముఖ్యమైనవి ఏం లేవు. "కుదురుతుందక్కా" అంది.

"తప్పకుండా వస్తావుగా. చాలా ఇంపార్టెంట్ విషయం."

"వస్తాను అక్క." ఫోన్ పెట్టేసింది.

6. ఈ సంభాషణలో ఎంత మంది మాట్లాడారు?
7. సంభాషణ ఎవరెవరి మధ్య జరిగింది?
8. వాళ్ళు ఎక్కడ కలవాలి అనుకున్నారు?
9. ఫోన్ చేసింది ఎవరు?
10. అక్క పేరు ఏమిటి?

**(ఇ) కింది వాటిలో ఏదైనా ఒక ప్రశ్నకు జవాబు రాయండి. 1×5=5**

11. 'బ్రతుకవచ్చు గాక. ______________ మానధనులు' – పద్యాన్ని పూరించండి.

12. ధనము కూడబెట్టి ధర్మంబు సేయక
తాను తినక లెస్స దాచుగాక
తేనెటీగఁ గూర్చి తెరువరికియ్యదా?
విశ్వదాభిరామ వినుర వేమ

– ఈ పద్యానికి తాత్పర్యం రాయండి.

13. **కింది పద్యాన్ని సరిచేయండి.**

మానవుల జూడు మదియే
జ్ఞానుల బూజించి సర్వసమభావమునన్
జ్ఞానమనెన్ గాంధితాత సద్గుణ జాతా!
దీనుల బ్రేమించు వి

**II. (అ)** కింది ప్రశ్నలలో ఏవైనా 4 ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో జవాబులు రాయండి.

**4×4=16**

14. పోతన గురించి రాయండి.
15. సామరస్యపూర్వక వాతావరణం నెలకొనడం అంటే మీకు ఏమి అర్థమయ్యింది?
16. తెలంగాణలో ఎటువంటి నాయకులు ఉండాలని కోరుకుంటున్నావు?
17. ధనం కూడబెట్టడమే ఎందుకు ముఖ్యం కాదు?
18. బిస్మిల్లాఖానును హాస్యప్రియుడని ఎందుకు అంటారు?
19. రైతు గురించి 'వర్షాలు' పాఠంలో కవి ఏమని చెప్పాడు?
20. కలాం మూడో తరగతి చదివేటప్పుడు ఏం జరిగిందని తెలిపాడు?
21. సామల సదాశివ గురించి రాయండి.

**(ఆ) కింది ప్రశ్నలలో ఏదైనా ఒక ప్రశ్నకు పది వాక్యాలలో జవాబు రాయండి.**

1 × 8 = **8**

22. "చదువుకోని వాడిని జ్ఞానహీనుడు అంటారు" ఎందుకు?
23. మంచి కవిత్వం మనుషులు నీతిమంతులుగా మారడానికి ఎలా తోడ్పడుతుంది?
24. "మానవులంతా సమానమే!" అనే భావన ఎందుకు కలిగి ఉండాలి?

**(ఇ) కింది ప్రశ్నలలో ఏదైనా ఒక ప్రశ్నకు పది వాక్యాలలో జవాబు రాయండి.**

**1×8=**8

25. సమాజంలోని సమస్యలను పరిష్కరించడంలో పెద్ద మనుషులు ఎలా ఆలోచిస్తారు?

26. 'కళాకారులకు మత భేదాలు ఉండవు' అని బిస్మిల్లాఖాన్ ఎలా నిరూపించాడు?

27. రామేశ్వరం గురించి కలాం చెప్పినట్లు, మీరు మీ ప్రాంతం గురించి వివరించండి.

III. **(అ)** కింది వాటిలో ఏదైనా ఒకదానికి జవాబు రాయండి. **1x 8=8**

28. "పరోపకారం ఉత్తమ లక్షణం" దీనిని అలవర్చుకోవాలని మిత్రునికి లేఖ రాయండి.

29. చెట్ల పెంపకం గురించి ప్రజలకు అవగాహన కలిగే విధంగా ఒక పోస్టర్ తయారు చేయండి

30. మతసామరస్యానికి చేపట్టవలసిన చర్యలపై ఇద్దరు మిత్రుల మధ్య సంభాషణలు రాయండి.

# ఎస్.ఎస్.సి. పబ్లిక్ పరీక్ష – 2021 మాదిరి ప్రశ్న పత్రం

## ద్వితీయ భాష – తెలుగు(09T)

## (పార్ట్ ఏ & బి)

సమయం : 3 గం.15 ని.లు                                                    మార్కులు : 80

**Part పార్ట్ - బి**

**సమయం : 30 ని.లు.**                                                    **మార్కులు : 20**

**సూచనలు:**

1. అన్ని ప్రశ్నలకు జవాబులను ఇందులో నిర్దేశించిన స్థలంలోనే రాయాలి.
2. పూర్తి చేసిన పార్ట్ – 'బి' ప్రశ్నపత్రాన్ని పార్ట్ - 'ఏ' సమాధాన పత్రంతో జతపరచండి.

**I. పదజాలం** **(10 మార్కులు)**

**(అ) కింది పదాలతో సొంత వాక్యాలే రాయండి.** **2×1=2**

1. ముచ్చట పడు : ______________________

2. సత్కారం : ______________________

**(ఆ) కింది ప్రశ్నలకు సరైన జవాబును గుర్తించి A/B/C/D సంకేతాన్ని బ్రాకెట్‌లో రాయండి.**

**8×1=8**

3. పోలీసు జాగిలాలు దొంగలను పసిగట్టినవి. గీత గీసిన పదానికి అర్థం ఏమిటి? (   )

A. పని చేసి.   B. గమనించి   C. గుర్తించి   D. గట్టిగా

4. రామయ్య ఎంతో నిజాయితీతో డబ్బు <u>గడించాడు</u>. గీత గీసిన పదానికి అర్థం ఏమిటి? ( )

   A. దొంగిలించాడు B. మోసగించారు C. పారవేశాడు D. సంపాదించాడు

5. <u>మేలిమి</u> బంగారంతో చేసిన నగలు ఉత్తమం అయినవి. గీత గీసిన పదానికి సమానార్థక పదం ఏది? ( )

   A. మంచి B. తెలుపు C. నలుపు D. మలుపు

6. <u>సతతం</u> ఆనందంగా ఉండాలంటే <u>నిరంతరం</u> మంచి ఆలోచనలు చేయాలి. గీత గీసిన పదాలకు పర్యాయపదం ఏమిటి? ( )

   A. నీరసం B. సంతోషం C. నిద్రలో D. ఎల్లప్పుడు

7. ధర్మం - పదానికి నానార్థాలు ఏవి? ( )

   A. పుణ్యం, పాపం B. అన్యాయం- పాపం

   C. ధర్మం, పాపం D. పుణ్యం, న్యాయం

8. 'ప్రత్యక్షం' అనగా .... ( )

   A. ప్రతి ఒక్క అక్షరం B. ప్రత్యేకమైన అక్షం

   C. కంటికి ఎదురుగా ఉన్నది D. కంటికి వెనుక ఉన్నది

9. 'కత' - దీనికి ప్రకృతి రూపం ఏమిటి? ( )

   A. వెత B. గతం C. కథ D. వ్యధ

10. 'విద్య' - దీనికి వికృతి రూపం ఏమిటి? ( )

   A. గద్యం B. గద్దె C. విద్దె D. సద్ది

**II. వ్యాకరణాంశాలు** **(10 మార్కులు)**

**(ఆ) సరైన జవాబుకు చెందిన A/B/C/D గుర్తును బ్రాకెట్‌లో రాయండి.**

11. రమ, ఆమె స్నేహితురాలుతో కలిసి నాట్యం చేసింది. ( )

(దీనిలోని సర్వనామం)

A. ఆమె B. వాణి C. కలిసి D. చేశాము

12. రోడ్డుపై మనుషులు ______. ఈ ఖాళీలో రావాల్సిన సరైన క్రియ పదం. ( )

A. పోతున్నారు B. పోతున్నాయి C. నడుస్తుంది D. పరిగెడుతున్నాము

13. పెద్దవారి ______ గౌరవంగా మాట్లాడాలి. ఖాళీలో రావాల్సిన విభక్తి ప్రత్యయము ఏది? ( )

A. తో B. కి C. ని D. కోసం

14. పెద్దల దగ్గర మంచిచెడులు తెలుసుకొని నడుచుకోవాలి. ( )

ఈ వాక్యంలోని అసమాపక క్రియ పదం ఏది?

A. పెద్దల B. దగ్గర C. తెలుసుకొని D. నడుచుకోవాలి

15. కిందివాటిలో సంశ్లిష్ట వాక్యం ఏది? ( )

A. సీత, గీత పాఠశాలకు నడిచి వెళ్లారు.

B. లెక్కలు మరియు సాంఘిక పుస్తకాలు కొన్నాను.

C. రెండు కు రెండు కలిపితే నాలుగు వస్తుంది.

D. ఏ విషయమైనా బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి.

16. సింహం ఏనుగును వేటాడుతున్నది. ఈ వాక్యం ఏ కాలంలో ఉంది? ( )

A. భూతకాలం B. భవిష్యత్ కాలం C. వర్తమాన కాలం D. వానాకాలం

17. పావురాలు వేటగాడి వలలో చిక్కుకుపోయాయి. ఈ వాక్యం ఏ కాలంలో ఉంది? ( )

A. భూతకాలం B. భవిష్యత్ కాలం

C. వర్తమాన కాలం D. ఎండాకాలం

18. నీ <u>పేరేమిటి?</u> గీత గీసిన పదాన్ని విడదీయగా ..... ( )

A. పేరు + ఏమిటి B. పేరా + ఏమిటి

C. వేరే + ఏమిటి D. పే + రేమిటి

19. 'కూరగాయలు' పదానికి విగ్రహవాక్యం ఏమిటి? ( )

A. కూర కోసం గాయాలు B. కూరలు మరియు కాయలు

C. కూర వల్ల కాయలు D. కాయ కోసం కూర

20. అమ్మ పాపను <u>రెండు చేతుల</u>తో ఎత్తుకుంది. గీత గీసిన పదం ఏ సమాసం? ( )

A. ద్వంద్వ సమాసం B. ద్విగు సమాసం

C. చేతుల సమాసం D. సంఖ్యా సమాసం